# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.



సంచిక : 385 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 15-3 -2025 | వెల : .రూ. 5.00





## మా బంగారం తుప్పు పడుతోంది

- మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్
- తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్ మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్ధన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్ధన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు

-మిగతా 2 లో



## రంగుల హరివిల్లు



- ఆడి పాడిన యువతీ యువకులు
- అంబరాన్నంటిన వేడుకలు
- హైదరాబాదులో ఘనంగా సంబరాలు
- రంగుల్లో మునిగి తేలిన యువత
- సంబరాల్లో పాలుపంచుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్
- దప్పు కొట్టి దరువేసిన జగ్గారెడ్డి
- మాస్ స్టెప్స్ తో ఆకట్టుకున్న మల్లారెడ్డి

### ఇంటింటా హెూలీ సందడి

**హైదరాబాద్:మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** హెూలీ సంబరాలు అంబరాన్నింటి తాకాయి. శుక్రవారం ఉదయం నుంచి దేశ విదేశాలతో పాటు తెలంగాణలో యువతీ యువకులు రంగుల్లో మునిగి తేలారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ

-మిగతా 2 లో



## రైలు హైజాక్ ఉగ్రవాదులు వెనక భారత్ హస్తం

- పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్
- ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార

-మిగతా 2 లో

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

### రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం

-మిగతా 2 లో



## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టీటీడి

- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

**తిరుమల,** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ

-మిగతా 2 లో



## దేశం కోసం ప్రాణాలివ్వడానికి సిద్ధం

### ఉత్తర,దక్షిణ పేరుతో విడదీయడం సరికాదు

- హిందీపేరుతో రాజకీయాలు మంచివి కావు
- జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్



**పిఠాపురం,మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** కుహనా సెక్యులరిస్టులకు పవన్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఓట్ల కోసం చేసే రాజకీయాలక కాలం చెల్లిందన్నారు. మతం ఏదైనా అందరికీ ఒకటటే ధర్మం ఉంటుందన్నారు. ఒక మతాన్ని కించపర్చడం సరికాదన్నారు. హిందూమతాన్ని కించపర్చడం..దానిని సమర్థించడం సెక్యులరిజం కాదన్నారు. మతానికో న్యాయం అంటే కుదరదు.. అందరికీ ధర్మం ఒక్కటేనని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం శివారులోని చిత్రాడలో జరిగిన 'జయకేతనం' సభలో పవన్ ప్రసంగించారు. 'ఇతర మతాలను గౌరవించాలని

-మిగతా 2 లో



## గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్** తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది

-మిగతా 2 లో



## చట్టసభలంటే విలువ లేని బీఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి... నిరసనలు చేయడమా
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**హైదరాబాద్,మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి

-మిగతా 2 లో

# రంగుల హరివిల్లు

(మొదటి తరువాయి)

దేశవ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరానంటాయి. విదేశాల్లో ఉండే భారతీయులు కూడా హోలీ పండుగను జరుపుకున్నారు. హైదరాబాద్ తో పాటు ముంబై కోల్కత్తా, చెన్నై, న్యూఢిల్లీ, లక్నో, వారణాసి తదితర ప్రాంతాల్లో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్లో నగరవ్యాప్తంగా హోలీ వేడుకలను యువకులు ఉత్సాహంగా నిర్వహించారు. సప్తవరణాల్లో కుర్ర కారు హుషారుగా పాటలు పాడుతూ డాన్స్ చేశారు. ఒకరి కి ఒకరు ముఖానికి సహజ సిద్ధమైన రంగులు అద్దుకుని కేరింతలు కొట్టారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ హోలీ వేడుకల్లో మునిగి తేలారు. గల్లి గల్లి లో హోలీ సంబరాలు అంబరాన్ని ఉంటాయి. పలుచోట్ల హోలీ ఈవెంట్ స్ సైతం ఏర్పాటు చేశారు. డిజె సాంగ్స్ రైన్ డాన్స్ తో కుర్ర కారు ఉర్రూతలు ఉగారు.

**. కేంద్రమంత్రి బండి సంజయ్ కేరింతలు**

కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయం ఎదుట హోలీ సంబరాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ ముఖ్య కార్యకర్తలు అభిమానులతో కలిసి రంగులో మునిగి తేలారు. యువత కేరింతలతో ఆయన గొంతు ఆయనతోపాటు కార్యకర్తలు నాయకులు జోష్ గా ముల్లు మునిగితేలారు. ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశవ్యాప్తంగా హోలీ పండుగను వైభవోపేతంగా జరుపుకుంటున్నారన్నారు ఎల్లప్పుడూ హిందూ సమాజం ఒకే తాటిపై ఉండాలని ఆకాంక్షించారు.

**దప్పు కొట్టి డ్యాన్స్ చేసిన జగ్గారెడ్డి**

హోలీ సందర్భంగా అందరి కళ్ళు జగ్గారెడ్డి పై పడుతుంది. సంగారెడ్డిలో హోలీ సంబరాల్లో జగ్గారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు కాంగ్రెస్ సీనియర్ నేత సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలో రామ్ నగర్ కాలనీలో తన చిన్ననాటి మిత్రులతో కలిసి కాముని దహన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన చిన్నప్పటి దోస్తులతో కాసేపు ముచ్చటించిన తర్వాత కాముని దహనం ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు కొడుతూ డాన్స్ చేస్తూ అక్కడ ఉన్న వాళ్ళందర్నీ ఉత్సాహపరిచాడు.

**హైదరాబాదులో ఆంక్షలు మధ్య హోలీ**

ఒకవైపు రంజాన్ మసాజ్ శుక్రవారం మరోవైపు ఇదే రోజు హోలీ కావడంతో పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రధానంగా చార్మినార్ ఉత్తర భారతదేశం నివాసులు అధికంగా ఉన్న బేగం బజార్ తదితర ప్రాంతాల్లో ఆంక్షలు కఠినతరం చేశారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు అయినా ఆంక్షలు నడుమ హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గల్లీలోను చిన్నారులు యువత పెద్దలు సైతం హోరి సంబరల్లో పాల్గొని రంగులు పూసుకున్నారు. చార్మినా ర్ , కోటి, బేగంబజార్ తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచి చిన్న పిల్లలు యువత రోడ్లపైకి ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. అలాగే అమీర్పేట ,ఎర్రగడ్డ ,బాలనగర్ ,కుకట్పల్లి, కెపిహెచ్బి, పటాన్చెరు, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి

**- సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో హోలీ సంబరాలు**

సంగారెడ్డి జిల్లా పోలీసు గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హోలీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ పాల్గొని అధికారులకు సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు.

**మల్లారెడ్డి మాస్ డాన్స్**

హోలీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బోయిన్పల్లి లోని వారి నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్స్ పిల్లలతో కలిసి రంగులు చల్లుకుంటూ ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా తన సతీమణికి మల్లారెడ్డి రంగులు పూశారు. అలాగే తన మనమరాళ్లను ఎత్తుకొని మాస్ డాన్స్ చేశారు. దప్పు కొడుతూ అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు. ఇక తనదైన శైలిలో స్టెప్పులు వేస్తూ ఉత్సాహంగా కనిపించారు

# దేశం కోసం ప్రాణాలివ్వడానికి సిద్ధం

(మొదటి తరువాయి)

సనాతన ధర్మం మాకు నేర్పింది. సెక్యులరిజం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. తప్పు ఎవరు చేసినా తప్పుని గట్టిగా చెప్పండి.. మతాల ప్రస్తావన వద్దు. ఇప్పుడు మనం వేసింది తొలి అడుగు మాత్రమే. భారతదేశం కోసం చనిపోవడానికైనా సంసిద్ధంగా ఉన్నా. నా ఇంటెన్సిటీ చాలా వైల్డ్‌గా ఉంటుంది. మాట్లాడితే సంస్కృతాన్ని తిడతారు. దక్షిణాదిపై హిందినీ రుద్దుతున్నారంటారు. అన్నీ దేశ భాషలే కదా. తమిళనాడు లో హిందీ రాకూడదని అంటుంటే.. నాకు ఒకటే అనిపించింది. తమిళ సినిమాలు హిందీలో డబ్ చేయకండి. డబ్బులేమో ఉత్తర్ ప్రదేశ్, బిహార్, ఛత్తీస్‌గఢ్ నుంచి కావాలి. హిందీని మాత్రం ద్వేషిస్తామంటే ఎలా? ఇదెక్కడి న్యాయం. ఉత్తరాది, దక్షిణాది భేదాలు కాదు.. దేశ సమగ్రత కావాలి. కట్ చేయడానికి భారతదేశం కేక్ కాదు. ఉత్తరాదిన హిమాలయాల్లో ఉంది పరమశివుని కైలాసం. దక్షిణాదిన ఉన్నది ఆయన కుమారుడు కుమారస్వామి మురుగన్ నివాసం. ఈ దేశాన్ని విడగొట్టే ధైర్యం, సాహసం ఎవరికైనా ఉందని నేను అనుకోవడం లేదు' అని పవన్ అన్నారు. ఇప్పటికే దేశాన్ని ముక్కలు చేశారు. దేశ విభజన గురించి చాలామందికి తెలియదు. నాదేశం గురించి నేను మాట్లాడితే తప్పంటారా అని ప్రశ్నించారు. తన గురించి ఓ ఇంగ్లీష్ పత్రికలో వచ్చిన వ్యాసాన్ని ప్రస్తావిస్తూ...తానెక్కడా మారలేదన్నారు. 11 ఏళ్లుగా తన పోరాటంలో ఎక్కడా తప్పటడుగు లేదన్నారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

(మొదటి తరువాయి)



ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# రైలు హైజాక్ ఉగ్రవాదలు వెనక భారత్ హస్తం

(మొదటి తరువాయి)

ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘానిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసి పుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

## మా బంగారం
# తుప్పు పడుతోంది

(మొదటి తరువాయి)

దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.

# గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్–1, గ్రూప్–2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా
# రూపాయి తేలేదు

(మొదటి తరువాయి)

దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్దిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టీటీడి



(మొదటి తరువాయి)

ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమ్మాయి వలలో పడి.. ఆర్మీ రహస్యాలు పాక్‌కు లీక్



**హైదరాబాద్:మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉత్తర ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న రవీంద్ర కుమార్ అనే ఉద్యోగి అమ్మాయి వలలో పడి భారత్‌కు చెందిన సున్నితపు విషయాలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు తెలిసింది. దీంతో సదరు వ్యక్తిని, అతని సహాయకుడిని యూపీ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న హ్యాండ్లర్లతో రహస్య సైనిక సమాచారాన్ని పంచుకుంటున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు.

# పాక్ మసీదులో పేలుడు

## పలువురికి గాయాలు



**ఇస్లామాబాద్, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బలోచిస్థాన్‌లో బీఎల్‌ఏ ఉగ్రవాదులు రైలు హైజాక్ చేసి పదుల సంఖ్యలో ప్రయాణికులను ఊచకోత కోసిన ఘటన ఇంకా సద్దుమణగక ముందే పాకిస్థాన్‌లో రంజాన్ పండుగ వేళ మరో దుశ్చర్య చోటుచేసుకుంది. ఖైబర్ ఫఖ్తూంక్వా ప్రావిన్స్‌లోని సౌత్ వజరిస్థాన్ మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా మధ్యాహ్నంపేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడులో చిన్నపిల్లలతో సహా నలుగురు గాయపడ్డారు. రాజకీయ పార్టీ జమాయిత్ ఉలేమా ఇస్లామ్ నేత అబ్దుల్లా నదీమ్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ పేలుడుకు అగంతకులు పాల్పడినట్టు అధికారులు చెబుతున్నారు. పేలుడు ఘటనలో అబ్దుల్లా నదీప్ తీవ్రంగా గాయపడటంతో అతన్ని, ఇతర క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటనకు తామే బాధ్యులమని ఇంతవరకూ ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు.గత నెలలో నౌషెరా జిల్లాలోని దారుల్ ఉలూమ్ హఖ్ఖాని సెమినరీ జరుగుతుండగా ఆత్మహుతి దాడి జరిగింది. ఈ దాడిలో జేయూఐ-ఎస్ నేత మౌలానా హమిదుల్ హఖ్ హుఖ్ఖాని సహా ఆరుగురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. దీనికి ముందు 2023 జనవరి 30న పెషావర్ పోలీస్ లైన్స్ ఏరియాలో జరిగిన బాంబు పేలుడులో 59 మంది మృతి చెందగా, 157 మంది గాయపడ్డారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిపై ముదిగొండ రమేష్ తీవ్ర ఆగ్రహం



**వెల్దండ, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ రమేష్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాజ్యాంగం పట్ల అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. దళితుల పట్ల ఈర్ష్యభావంతో వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అభిప్రాయపడ్డారు. రమేష్ పేర్కొన్న ప్రకారం, అసెంబ్లీ సాక్షిగా దళిత స్పీకర్‌ను అవమానపరిచిన జగదీశ్వర్ రెడ్డి ప్రవర్తన అసహ్యకరమని, ఇలాంటి వ్యక్తులను ఎమ్మెల్యే సభ్యత్వం నుంచి డిస్క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవగాహన లేని వ్యక్తులను మంత్రులుగా నియమించడం శాసనసభ గౌరవానికి భంగం కలిగించిందని ఆయన ఆరోపించారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని రమేష్ హెచ్చరించారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. రమేష్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌లను సభ్యత్వం రద్దు చేసిన సందర్భాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ శాసనసభను సాంప్రదాయంగా నడిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అహంకారంతో వ్యవహరించడం తగదని, ఇలాంటి ప్రవర్తన బిఆర్ఎస్ పార్టీకి మరియు రాష్ట్ర రాజకీయాలకు ప్రమాదకరమని ముదిగొండ రమేష్ అభిప్రాయపడ్డారు.




# భారత ప్రజాస్వామ్యానికి మత రాజకీయాల ముప్పు



భారతదేశ ప్రజాస్వామ్యం లౌకికత, సమగ్రత మరియు అభివృద్ధి అనే మూలస్తంభాలపై ఆధారపడి ఉంది. కానీ, ఇటీవలి రాజకీయ పరిణామాలు చూస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థపై మతపరమైన రాజకీయాల ప్రభావం పెరిగిపోతూ ఉంది. హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల నుంచి దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల వరకు, మతపరమైన రాజకీయ వ్యూహాలు మరింత స్పష్టమవుతున్నాయి.

**మతపరమైన విభజన - ఓట్ల కోసం వ్యూహం**

ఇటీవలి కాలంలో భారతదేశ రాజకీయాల్లో మతపరమైన చీలికను ఓట్ల కోసం వినియోగించే ధోరణి పెరిగింది. హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికలు ఈ ధోరణికి ప్రతిబింబంగా మారాయి. హిందువులు బీజేపీ వైపు, ముస్లింలు ఏఐఎంఐఎం వైపు ఉన్న తీరును గమనిస్తే, ఇది కేవలం ఒక్క నగరానికి పరిమితమైన అంశం కాదు, దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న రాజకీయం.

ఈ రాజకీయ వ్యూహం ఎంతో పద్ధతిగా అమలు అవుతోంది. బీజేపీ హిందుత్వ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లి హిందూ ఓట్లను సమీకరిస్తుంటే, ఏఐఎంఐఎం ముస్లింల ఓట్లను కట్టడి చేసుకోవడంపై దృష్టిపెట్టింది. ఈ రెండు పార్టీలు ఎదురెదురుగా పోటీ చేస్తున్నట్టుగా కనిపించినా, వాస్తవానికి వీటి వ్యూహాలు పరస్పర ప్రయోజనం కలిగించేలా ఉంటున్నాయి. ఏఐఎంఐఎం బలపడే కొద్దీ, హిందూ ఓట్లు మరింతగా బీజేపీ వైపు వెళ్లే అవకాశం పెరుగుతోంది.

**భారత ప్రజాస్వామ్యం - నైతిక రాజకీయాల నిర్వీర్యత**

మతపరమైన రాజకీయాల వల్ల భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. ఎన్నికలు ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సామాజిక సంక్షేమం వంటి అంశాల ఆధారంగా జరగాలి. కానీ, మత ప్రాతిపదికన ఓటింగ్ జరిగితే, అసలు రాజకీయ పోటీ పూర్తిగా మారిపోతుంది.

ఓటర్లు మతపరంగా బలగాలుగా ఏర్పడి ఓటేస్తే, అభివృద్ధి, ఉద్యోగావకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలు పక్కన పడతాయి. దీని ప్రభావంగా, ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించటం ప్రారంభిస్తారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు చాలా ప్రమాదకరం. ఇటీవల బీజేపీ తీసుకువచ్చిన కొన్ని చట్టాలను కూడా మతపరమైన కోణంలో చూడటం ప్రారంభమైంది. ట్రిపుల్ తలాక్ నిషేధం, జనాభా నియంత్రణ చట్టాలు వంటి కీలక విధానాలను మత రాజకీయం ద్వారా వివాదాస్పదం చేయడం ఓటర్లను మరింతగా మతపరంగా విభజించే పనిని చేసింది.

**బీజేపీ వ్యూహం - ఏఐఎంఐఎం ప్రభావం**

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 200 సీట్లు కూడా రావని ఆ పార్టీ అధిష్టానం ముందే అర్థం చేసుకుంది. కానీ, బీజేపీ మౌలికంగా “400 సీట్లు” అనే ప్రచారాన్ని తెరపైకి తీసుకువచ్చింది. దేశ ప్రజలు అధికార మార్పును కోరుకున్నా, బీజేపీ ఈ వ్యతిరేకతను తన అనుకూలంగా మలచుకోవడంలో విజయం సాధించింది. దక్షిణ భారతదేశంలో బీజేపీకి వ్యతిరేకత పెరుగుతుందని ముందే అర్థం చేసుకున్న ఆ పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబుని దగ్గర చేసుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ గెలవడం కూడా బీజేపీ వ్యూహంలో భాగమే. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే, పశ్చిమ బెంగాల్, బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాలతో కలిసి పార్లమెంట్‌లో హంగ్ ఏర్పడే అవకాశం ఉండేది. అందుకే, బిఆర్ఎస్ నేతల ప్రాధాన్యతను తగ్గించేందుకు వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చింది.

**ఏఐఎంఐఎం - బీజేపీ ల అనుసంధానం?**

ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని చూస్తే, ఏఐఎంఐఎం బలపడిన కొద్దీ బీజేపీ మరింత లాభపడుతున్నదని స్పష్టంగా కనిపిస్తోంది. ఏఐఎంఐఎం ఎంపీ సీటును చూపించి, హిందూ ఓటర్లను పూర్తిగా తమ వైపుకు తిప్పుకోవడంలో బీజేపీ విజయవంతమైంది. మతపరమైన విభజన పెరిగిన కొద్దీ, బీజేపీకి వ్యతిరేక శక్తులు బలహీన పడుతున్నాయి.

ఏఐఎంఐఎం పోటీ చేసే ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పార్టీలు నిలదొక్కుకునే అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఏఐఎంఐఎం బలపడటం వల్ల కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు పూర్తిగా ఇబ్బందిలో పడిపోతున్నాయి. ఏఐఎంఐఎం పోటీ చేయడం లేదా ప్రత్యక్షంగా బీజేపీ వ్యతిరేకంగా నిలవడం వల్లే బీజేపీకి ప్రయోజనం కలుగుతోంది.

**భారతదేశ రాజకీయ భవిష్యత్తు**

ఇటీవల అంతర్జాతీయ సంస్థలు నిర్వహించిన సర్వేలు వెల్లడించిన ప్రకారం, భారతదేశ ప్రజలు మోదీ తర్వాత యోగి ఆదిత్యనాథ్‌ను ప్రధానమంత్రిగా కోరుతున్నారు. అంటే, బీజేపీ ప్రస్తుత ధోరణికి దేశంలోని ఓటర్లు మరింత మద్దతు ఇవ్వబోతున్నారన్న అర్థం. మతపరమైన రాజకీయాలను ప్రోత్సహించే విధానం కొనసాగితే, మరో రెండు దఫాల పాటు బీజేపీ అధికారం కొనసాగించే అవకాశం ఉంది.

ఈ పరిస్థితిని మార్చాలని కోరుకునే మేధావులు, లౌకికవాదులు ముందుగా ఏఐఎంఐఎం లాంటి పార్టీలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయనే విషయాన్ని గుర్తించాలి. ఏఐఎంఐఎం పోటీ చేసే చోట ప్రత్యామ్నాయ శక్తులు బలపడకపోతే, బీజేపీకి నిరంతరం ప్రయోజనం కలుగుతుంది.ప్రస్తుతం భారతదేశ రాజకీయాలు మత ప్రాతిపదికన నడుస్తున్నాయి. బీజేపీ మరియు ఏఐఎంఐఎం మధ్య ప్రత్యక్ష సంబంధం లేదని కనిపించినా, మతపరమైన విభజనలో రెండు పార్టీలు పరస్పరం లాభపడుతున్నాయి. ఏఐఎంఐఎం బలపడే కొద్దీ, హిందూ ఓట్లు బీజేపీ వైపుకు మరింతగా మారుతున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, భారతదేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లే అవకాశముంది. దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే, మత రాజకీయాలను పూర్తిగా అణచివేసి, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సంక్షేమం వంటి అంశాల ఆధారంగా ఓటింగ్ సంస్కృతిని పెంపొందించాలి. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే, మతపరమైన రాజకీయాలను మోసగాళ్ల వ్యూహంగా గుర్తించి, అభివృద్ధి, సమగ్రతపై దృష్టి పెట్టే నాయకత్వాన్ని ఎంచుకోవాలి.

**భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ప్రజల చేతిలో ఉంది. ప్రజలు మతపరమైన విభజనను కాదని, అభివృద్ధికి ఓటేస్తేనే భారతదేశ ప్రజాస్వామ్యం మళ్లీ తన అసలైన ఆకారాన్ని దక్కించుకోగలదు.**

వ్యాసకర్త
నరేష్ దండు
సామాజిక కార్యకర్త




# గ్రూప్ -3 స్టేట్ టాపర్ అర్జున్ రెడ్డి



**పాపన్నపేట, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రూప్ -3 స్టేట్ టాపర్‌గా పాపన్నపేటకు చెందిన అర్జున్ రెడ్డి నిలిచాడు. శుక్రవారం టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో అర్జున్ రెడ్డి 339.239 మార్కులతో స్టేట్ ప్రథమ ర్యాంక్ సాధించాడు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ -2 లో స్టేట్ 18వ ర్యాంక్ సాధించాడు. అర్జున్ రెడ్డి ఇంజినీరింగ్ పూర్తి చేసి, ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ, మెదక్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. వరుసగా ప్రకటించిన ఫలితాల్లో అర్జున్ మంచి ప్రతిభ కనబర్చడం పట్ల మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రూప్ -2 పోస్టుకు ప్రాధాన్యత ఇస్తానని అర్జున్ రెడ్డి తెలిపారు. అర్జున్ రెడ్డి హాల్ టికెట్ నంబర్ - 2295819138.

# జమ్మూకశ్మీర్‌లో యాక్టివ్‌గా 60 మంది విదేశీ ఉగ్రవాదులు



**శ్రీనగర్ మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో ప్రస్తుతం 60 మంది విదేశీ ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నట్లు ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. దీంట్లో 35 మంది లష్కరే తోయిబా ఉగ్రవాదులే ఉన్నారు. కశ్మీర్‌లో జరుగుతున్న చొరబాటుదారుల హింసలో 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నట్లు పేర్కొన్నారు. విదేశీ ఉగ్రవాదుల జాబితాలో.. లష్కరే తోయిబాతో పాటు జేష్ ఏ మొహమ్మద్, హిజ్‌బుల్ ముజాయిద్దీన్ తీవ్రవాదులు కూడా ఉన్నారు. యాక్టివ్‌గా ఉన్నవారిలో 21 మంది జేషై మొహమ్మద్, ముగ్గురు హిజ్‌బుల్ వ్యక్తులు ఉన్నారు. యాక్టివ్‌గా ఉన్న 17 మంది స్థానికుల్లో.. 14 మంది శ్రీనగర్ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. మరో ముగ్గురు జమ్మూ సెక్టార్ నుంచి యాక్టివ్‌గా ఉన్నారు.

## తెలుగు పంచాంగం 15,3/2025,శనివారం



**సూర్యోదయం & సూర్యాస్తమయం:**
ఉదయం 6:27 ఎ సాయంత్రం 6:22
**చంద్రోదయం & చంద్రాస్తమయం:**
రాత్రి 8:54 | ఉదయం 7:53(మార్చి 16)
**చంద్ర మాసం & పక్షం:**
ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం
**తిథి:**
ద్వితీయ: మార్చి 15 మధ్యాహ్నం 2:33 నుండి మార్చి 16 సాయంత్రం 4:58 వరకు
**నక్షత్రం:**
హస్త: మార్చి 15 ఉదయం 8:54 నుండి మార్చి 16 ఉదయం 11:45 వరకు
**అశుభ సమయాలు :**
రాహుకాలం: ఉదయం 9:26 నుండి 10:55 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:54 నుండి 3:23 వరకు
వర్జ్యం: సాయంత్రం 6:18 నుండి 8:05 వరకు
**శుభ సమయాలు :**
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:01 నుండి 12:48 వరకు

# హెూలీ మానవ జీవితంలో ఓ వేడుక : గణేష్ గుప్త



**ఎల్బీనగర్,మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులు చల్లుతూ ఒకరికి ఒకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈసందర్భంగా హస్తినాపురం ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులు గణేష్ గుప్త మాట్లాడుతూ. హెూలీ సంస్కృతి సంప్రదాయాలను చాటి చెబుతుందని అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మానవ జీవితంలో ప్రజలు చేసుకునే వేడుకగా హెూలీ నిలిచిందని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు యువకులు మహిళలు పాల్గొన్నారు.ం

# స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు



**దేవరకొండ,మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. అసోసియేషన్ భవనంలో జరిగిన ఈ ఉత్సవాలు పండుగ ఉత్సాహాన్ని అందరిలోకి నింపాయి. విద్యార్థులు, చిన్నారులు, మహిళలు, అసోసియేషన్ సభ్యులు రంగులు చల్లుకుంటూ, నృత్యాలతో హెూలీ శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటీ మాట్లాడుతూ, "హెూలీ పండుగ అనేది కేవలం రంగుల వేడుక మాత్రమే కాదు. ఇది సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను ప్రతిబింబించే అత్యంత ముఖ్యమైన పండుగ. ఇది కులమతా విభజనలను మరిచి అన్ని వర్గాల వారికీ సంతోషాన్ని పంచుతుంది," అని అభిప్రాయపడ్డారు. అదనంగా, హెూలీ పండుగ వెనుక పురాణాలను కూడా ఆయన వివరించారు. "పూర్వంలో హిరణ్యకశిపుడి రాక్షస రాజ్యంలో, ప్రహ్లాదుడిపై విష్ణువు కరుణించి రక్షించిన ఘటన చెడుపై మంచి గెలుపును సూచిస్తుంది. ఈ క్రమంలో హెూలిక మంటల్లో కాలిపోవడం, మంచి గెలిచిన నైతికతను ప్రతిబింబించడం ఈ పండుగకు ప్రత్యేకతను అందించింది," అని అన్నారు.

# రాజ్యాంగ పదవిని ప్రభావితం చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది

**-జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం అనైతిక చర్య**
**-సస్పెన్షన్కు నిరసనగా ప్రభుత్వ ఒంటికాలు దిష్టిబొమ్మ దగ్ధం**
**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు**



**వనపర్తి,మార్చి14( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రజాస్వామ్యంలో ప్రజల తరుపున ప్రశ్నిస్తున్న బి.ఆర్.ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ ఒంటికాలు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నాయి పాలన పక్కదారి పడుతుంది సమయం ఇవ్వాలని కోరితే సస్పెండ్ చేయడాన్ని నిరసించారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు రైతు భరోసా, రైతు భీమా,రైతు రుణ మాఫీ,మహిళకు2500,నిరుద్యోగ భృతి,కె.సి.ఆర్ కిట్టు,కళ్యాణ లక్ష్మి తోలం బంగారం తదితర అంశాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తే తట్టుకోలేక అన్ పార్లమెంటరీ వార్డ్స్ మాట్లాడారని,దళిత స్పీకర్ గారిని అవమాన పరిచారని ఆరోపిస్తూ అసెంబ్లీ వాయిదా వేసి కుట్ర పూర్తిగా సస్పెండ్ చేయాడాని తీవ్రంగా ఖండించారు. వెంటనే బేషరతుగా సస్పెండ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పి రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,డాక్టర్.డ్యానియల్, స్టార్.రహీమ్, జానంపేట్. శ్రీనివాసులు, జోహేబ్ హుస్సేన్, ఫజల్, ఏ.కె.పాషా, అలీం,ఎం.వెంకటయ్య, మాణికుమార్, లక్ష్మణ్ శివ,భరత్, ఇంతియాజ్, తోట.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ వేడుకల్లో పాల్గొన్న తల్లోజు ఆచారి



**ఆమనగల్, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీ బొమ్మ చౌక్‌లో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరై, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలతో కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మధ్య పండగ ఆనందాన్ని పంచారు. తల్లోజు ఆచారి పార్టీ కార్యకర్తలతో కలసి మున్సిపాలిటీ వీధులలో సంచరిస్తూ, గ్రామ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో ఉత్సాహం, భారతీయ సంస్కృతికి అద్దం పడే విధంగా జయప్రదంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గోరటి నరసింహ, చెక్కల లక్ష్మణ్, రాంపాల్ నాయక్ , కర్నాటి విక్రమ్ రెడ్డి, శ్రీకాంత్ సింగ్ రవి రాథోడ్, వరికుప్పల శ్రీనివాస్, అశోక్, ఎర్రోళ్ల మహేష్, ప్రమోద్, శ్రీను తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి గోడపత్రికల విడుదల

**-ఏ ఐ వై ఎఫ్ వనపర్తి శాఖ**




**వనపర్తి,మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి లో మార్చి 23న భగత్ సింగ్ 94 వర్ధంతి నేపథ్యంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తి ఆఫీస్ వద్ద భగత్ సింగ్ వర్ధంతి గోడ పత్రికలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ రాజ్గురు సుఖ్దేవ్ తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని గర్జించిన భగత్ సింగ్ దేశ ప్రజల కోసం ఉరికొయ్యను ముద్దాడారని, ఆయన ఆశయ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలు, సెమినార్లు, చెకుముకి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారన్నారు. యువత డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని, రాజకీయ నేతల స్వార్థ రాజకీయాల వలలో పడవద్దన్నారు. తాగుడు, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసలను చేస్తున్నారన్నారు. దేశ ప్రగతి కోసం, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలన్నారు. మార్చి 23న జరిగే భగత్ సింగ్ వర్ధంతి ఉత్సవాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా ఇన్చార్జి రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విష్ణు, చందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా హెూలీ వేడుకలు






**యాచారం,మార్చి 14( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మొండి గౌరెల్లి గ్రామం లో హెూలీ వేడుకలు చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హెూలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హెూలీ వేడుకలు నిర్వహించారు. హెూలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ లో హెూలీ సంబరాలు




**యాచారం,మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చిన్నపెద్దా కేరింతలు కొడుతూ రంగుల్లో మునిగితేలారు. యాచారం మండలం మేడిపల్లి లో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ లో సిఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఎస్సై తేజం రెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి మేడిపల్లి లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి ప్రజలకు మహిళలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు .



## అంబరాన్నంటిన హెూలీ సంబరాలు



**నాగర్‌కర్నూల్, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్‌లోని నిర్మలాదేవి కాలనీలో హెూలీ వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా మరియు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం వినాయక సిండికేట్ ఆధ్వర్యంలో, అర్థం శేఖర్ (మల్కాపూర్ శేఖర్) సమన్వయంతో నిర్వహించబడింది. కార్యక్రమం అర్థం శేఖర్ నివాసం వద్ద ప్రారంభమై, వినాయక సిండికేట్ సభ్యులు, వాసవి యువసేన మరియు ఇతర మిత్రులు ఈ ఉత్సవంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆటలు, పాటలు, నృత్యాలు వంటి వినోదాత్మక కార్యక్రమాల ద్వారా ఆహ్లాదకర వాతావరణం సృష్టించారు. హెూలీ వేడుకలలో భాగంగా జరిగిన బైక్ ర్యాలీ నగర్‌కర్నూల్ టౌన్ మొత్తానికి చైతన్యాన్ని చేరవేసింది. ఈ సందర్భంగా అర్థం శేఖర్ మాట్లాడుతూ, హెూలీ పండుగ అనేది ఐకమత్యం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ఆర్యవైశ్య సమాజం ఐకమత్యంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని అన్నారు. ఏ సమస్య వచ్చినా సమాజం మొత్తం కలసి పరిష్కరించుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. వినాయక సిండికేట్ తరఫున కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఆర్యవైశ్య సభ్యులకు, వాసవి యువసేనకు, మరియు ఇతర సిండికేట్ మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వాసవి యువసేన అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి చేసిన సహకారం ప్రశంసించబడింది.

## హెూళీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
-షాద్ నగర్ లో హెూళీ సంబరాల్లో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హెూలీ పర్వదినం సందర్భంగా ఈరోజు షాద్ నగర్ పట్టణం లో హెూళీ సంబరాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని, బిజెపి నాయకులకు హెూళీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టంగుటూరి విజయ్ కుమార్, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మల్చలం మురళి, జె నర్సింహా, మల్చలం రాము, హరీష్ ముదిరాజ్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో హెూళీ పండుగ ప్రత్యేక మైనదని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. హెూళీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని,అందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## ఆడుదాం ఐక్యతను చాటుదాం



-అధ్యక్షులు గోనూరు వెంకటయ్య

**వనపర్తి,మార్చి14( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కులమతాలకు అతీతంగా ప్రతిఏటా ఆడుదాం మనఐక్యతను చాటుదాం అని గణేష్ వాకింగ్ గ్రూప్ అధ్యక్షులు గ్నోరీర్ వెంకటయ్య అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గణేష్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాకింగ్ గ్రూప్ అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ హెూలీ అనేది ఐకమత్యాన్ని చాటే పండుగని కుల మతాలకు అతీతంగా జరుపుకునే ఒక గొప్ప వేదిక ఈ పండుగ అని నేడు మనిషి ఉరుకుల పరుగుల జీవితంలో మానవ సంబంధాలు దెబ్బతింటున్న తరుణంలో ఇలాంటి పండుగలు మనకు ఎంతో ఉత్సాహాన్ని,,ఆనందాన్ని, ఐక్యతను ఇస్తాయని ఇలాంటి వాటిలో పాల్గొనడం చేత మానసిక ఆనందంతోపాటు మానవ సంబంధాలు, మెరుగుపడతాయని ఆయన అన్నారు. ఈ వేడుకలో గణేష్ వాకింగ్ గ్రూప్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, కొండా గోపాల్ రెడ్డి, కృష్ణ మూర్తి, ప్రకాష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగుల పండగ హెూళీ వేడుకలు.

పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్...



**హైదరాబాద్, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే రంగుల పండగ హెూళీ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 లోని ఇనీషియం అపార్ట్ మెంట్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రామ్ నివాస్ బన్సాల్ నివాసంలో నిర్వహించిన హెూళీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు రంగులు పూషారు. హెూళీ వేడుకలలో పాల్గొన్న వారికి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెూళీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బద్రి విశాల్ బన్సాల్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పీయూష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల లో దొంగల దుశ్చర్య



**మాడుగుల, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లాలోని మాడుగుల మండల కేంద్రంలో మార్చి 12, 2025 రాత్రి దొంగతనం ఘటన గ్రామ ప్రజలను కుదిపేసింది. డ్రైవర్ వృత్తి నిర్వహిస్తున్న కాట్ల జంగయ్య తండ్రి రాములు ఇంటిని లక్ష్యంగా చేసుకుని దొంగలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఇంటికి ప్రవేశించిన దొంగలు, పడక గది తాళం పగులగొట్టి, బీరువాను తెరిచి దాదాపు 30 తులాల వెండి ఆభరణాలు, అందులో గొలుసులు మరియు చైన్‌ను దోచుకెళ్లారు. హైదరాబాద్‌లో నివాసముంటున్న కుటుంబ సభ్యులు ఈ ఘటన గురించి మార్చి 13, 2025 సాయంత్రం తెలిసిన తరువాత తక్షణమే గ్రామానికి చేరుకున్నారు. ఇంటిని పరిశీలించినప్పుడు దుస్తులు చిందరవందరగా ఉండటం, బీరువా బలవంతంగా తెరిచి ఉండటం గమనించి, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకి ఫిర్యాదు చేసిన తరువాత, వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు. పూర్తిస్థాయి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు.

## సభ ఏర్పాట్లను పరిశీలించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**నర్సంపేట మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్ 27వ తారీఖున వరంగల్ పట్టణ శివారు దేవన్నపేట లో రజితోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రులు హరీష్ రావు ఎర్రబెల్లి దయాకర్ రావు లతో కలిసి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి తో సహా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా కాముడి దహనం



**కడ్తాల్,మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కామ దహనం కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద కట్టెలు పేర్చి కాముని ప్రతిమకు అర్చకులు వెంకటేశ్వర శర్మ ప్రత్యేక పూజలు అనంతరం వంశపార్యపర్యంగా వస్తున్న ఆచార వ్యవహారాలతో డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ గ్రామ పెద్దల సమక్షంలో పూజలు నిర్వహిస్తుండగా కాముని దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలను చూసేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మహేష్, మాజీ వార్డు సభ్యులు హెచ్ ఆర్ మహేష్, నరేందర్ రెడ్డి, గణేష్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, గ్రామ పెద్దలు సాయి రెడ్డి, వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, జంగారెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యం, దూదేరాములు, పాండు, మూడ రవి, మహేష్, సురేష్, లాయర్ సంతోష్, దేవేందర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు



**మాడుగుల, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గౌని మల్లేష్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ కౌన్సిల్ సభ్యులు సూదిని శివరాం రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షులు ఏర్కలి కాటం, కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మెట్టు శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు రావిరాళ్ళ మహాదేవ్ శర్మ, కొత్తపల్లి యాదయ్య, జక్కుల జంగయ్య యాదవ్, ఈరమల్ల శ్రీను, ఈర్లపల్లి మధు తదితరులు పాల్గొన్నారు. అలాగే బూత్ స్థాయి అధ్యక్షులు అనేపాక కృష్ణ, కేశమోని కృష్ణ, ఎమ్మే శేఖర్, ఎమ్మే కృష్ణ, గడ్డం శేఖర్, కాట్ల జంగయ్య, రాములు, రౌతు మల్లయ్య, అన్నెపాక కృష్ణయ్య, ఈరమల్ల కాటమయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని హెూలీ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## వెల్దండలో హెూలీ ఉత్సాహం

**వెల్దండ, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో రంగుల పండుగ హెూలీను ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగను హిందూ మత అనుచరులు ప్రతి సంవత్సరం మార్చి నెలలో ఉత్సాహంగా నిర్వహిస్తారు. ఈ పండుగ ప్రత్యేకత ప్రజలు తమ కష్టాలను, శత్రుత్వాన్ని మరిచి, సోదరా భావంతో పరస్పర రంగులు చల్లుకుంటూ జరుపుకోవడంలోనే ఉంది.



సోదరా భావానికి ప్రతీక హెూలీ హెూలీ పండుగ సందర్భంగా వెల్దండ గ్రామ యువకులు సోదరా భావానికి ప్రాధాన్యత ఇచ్చి పండుగను సంతృప్తితో నిర్వహించారు. ఆనందంతో తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, శత్రుత్వాన్ని తుడిచిపెట్టి మనోభావాలను రంగుల ద్వారా వ్యక్తీకరించారు. ఉల్లాసంగా వేడుకలు స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి యువతులు, పెద్దలు కూడా హెూలీ ఉత్సవాల్లో పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. రంగుల ప్రకాశంతో వెల్దండ మండల కేంద్రం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# మాడుగుల మండలంలో అక్రమ మద్యం విక్రయాలపై పోలీసుల దాడులు

**మాడుగుల, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలంలో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు సమర్థవంతమైన చర్యలు చేపట్టారు. మార్చి 13, 2025న ఉదయం పోలీసులు మూడు వేర్వేరు ప్రదేశాల్లో దాడులు నిర్వహించి, అనుమతి లేకుండా విక్రయిస్తున్న మద్యం స్వాధీనం చేసుకున్నారు. మాడుగుల గ్రామంలోని గ్రోమోర్ ఫర్టిలైజర్ షాప్ పక్కన ఉన్న మణికంఠ కిరాణా షాప్‌లో 13.3 లీటర్ల విస్కీ, 50.7 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ షాప్ అంబాల యాదయ్యకి చెందినదిగా గుర్తించారు. తరువాత కోలు



కాలువ వద్ద ఉన్న జై హనుమాన్ కిరాణా షాప్‌పై దాడి చేసి, 5.79 లీటర్ల విస్కీ, 15.6 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ షాప్ ఈర్ల శ్రీనివాసం నిర్వహించేది. మూడవ దాడి నాగిళ్ల గ్రామంలో అగిర్ చంద్రశేఖర్ నిర్వహించే కిరాణా షాప్‌పై నిర్వహించారు. ఈ దాడిలో 12.7 లీటర్ల విస్కీ, 3.9 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు మూడు కేసులు నమోదు చేసి, వీటిపై దర్యాప్తు ప్రారంభించారు. మాడుగుల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ఈ దాడులు ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం విక్రయాలను అరికట్టడానికి చేపట్టిన కఠిన చర్యల భాగమని తెలిపారు. అక్రమ కార్యకలాపాలను నిరోధించేందుకు ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## కందూరులో మోడల్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

**అడ్డాకుల, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహబూబ్ నగర్ జిల్లా, అడ్డాకుల (మం), కందూర్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో రూ.7 లక్షల ఎంపీ నిధుల వ్యయంతో నిర్మించిన మోడల్ మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ శుక్రవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై



హాల్‌ను ప్రారంభించారు. స్థానిక బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకను మరింత వైభవంగా చేశారు. అధునాతన సౌకర్యాలతో నిర్మాణం ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తక్కువ సమయంలో పూర్తి చేసినట్లు తెలియజేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆధునాతన హంగులతో హాల్‌ను రూపొందించారు. రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు ఈ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మోడల్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి ప్రణాళిక దేవాలయ ప్రాంగణంలోని ఈ కమ్యూనిటీ హాల్ భవిష్యత్తులో ఇతర ప్రాంతాలకు మోడల్‌గా నిలుస్తుందని ఆశిస్తున్నట్లు ఎంపీ డీకే అరుణ తెలిపారు. పార్లమెంటు పరిధిలో ఈ తరహా కమ్యూనిటీ హాల్స్‌ను దశల వారీగా నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆమె వివరించారు. ప్రత్యేక అభినందనలు కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, భక్తుల కోసం చక్కని ఏర్పాట్లు చేసిన స్థానిక బీజేపీ శ్రేణులకు ఎంపీ డీకే అరుణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆమె కోరారు.

## జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి హోళి సంబరాల్లో పాల్గొన్న ఉప్పల.



**ఎల్బీనగర్,మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త నాగోల్ లోని తన నివాసంలో జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి హోళి సంబరాల్లో పాల్గొన్నారు. ఆయన కి కార్మికులు కలర్స్ పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు . సిబ్బందికి మిఠాయిలు పంచారు. ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. సహజసిద్ధమైన రంగులతో హోలీ సంబరాలను ప్రజలంతా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన పండగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చే హోళి పండగ విశిష్టమైనదని, అందరి జీవితాల్లో వెలుగులు విరబుయాలని ఆకాంక్షించారు.

# అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు






**కల్వకుర్తి, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హోలీ పండుగ సందర్భంగా కల్వకుర్తిలో ఉత్సాహంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం, ఆవోప ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని వాసవి కన్యాకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు వివాహ మహోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించి అనంతరం కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి హోలీ శుభాకాంక్షలు చెప్పడంతో పాటు నృత్యాలు, డీజే పాటలతో పట్టణంలోని ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరు రమేష్ బాబు, గంధం ప్రసాద్, వాస శేఖర్, గంప శ్రీనివాస్, చిగుళ్లపల్లి శ్రీధర్, బాదం రాఘవేందర్, పాపిశెట్టి సతీష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రమేష్ అనే వ్యక్తి దుర్మరణం

**బిజినపల్లిలా, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బిజినపల్లి మండల పరిధిలోని సాయిని పల్లిలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బుద్దారం నుండి బిజినపల్లి వైపుకు వెళ్తున్న రమేష్ (38) అనే వ్యక్తి స్పీడ్



బ్రేకర్ వద్ద ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గాయాలపాలైన మరో వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# బిఆర్ఎస్ పై కాయితి విజయ్ కుమార్ రెడ్ ఫైర్

**కల్వకుర్తి, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, సభాపతి పట్ల చులకనగా మాట్లాడడం, అసెంబ్లీ సాక్షిగా సభను ఉల్లంఘించడం రాజ్యాంగానికి వ్యతిరేకమని తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ నేతలపై విమర్శలు బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వంటి వ్యక్తులను మంత్రులుగా నియమించడం కేసీఆర్ చేసిన పెద్ద తప్పు అని ఆయన పేర్కొన్నారు. అలాంటి వ్యక్తులు దళిత స్పీకర్‌ను అవహేళన చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇలాంటి నేతలను అసెంబ్లీ నుంచి పూర్తిగా సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ గౌరవం కాపాడాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలో



ఉన్నప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌లను సభ్యత్వం రద్దు చేసిన సందర్భాన్ని గుర్తుచేసి, బిఆర్ఎస్ పార్టీ అధికార అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ సంస్కృతి అవసరం గవర్నర్ ప్రసంగం సమయంలో బిఆర్ఎస్ నేతల ప్రవర్తన రాజకీయ సంస్కృతికి విరుద్ధమని, వారి మాటల్లోనే వారి అహంకారం స్పష్టమవుతోందని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రవర్తన బిఆర్ఎస్ పార్టీకి మరియు రాష్ట్ర రాజకీయాలకు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు

# పాడి రైతుల సమస్యలపై జెనిగల మహేష్ యాదవ్ ఆగ్రహం

**కద్తాల్, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కద్తాల్ మండల పరిధిలోని ఎక్యాయిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, పాడి రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు. పాల బిల్లుల చెల్లింపులపై ఆవేదన గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాడి రైతులకు 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించేవారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మండలంలోని పలు గ్రామాల్లో కొంతమందికి మాత్రమే బిల్లులు చెల్లించగా, చాలా మంది రైతులు ఇంకా బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. హెచ్చరికలు పాల



బిల్లులు వెంటనే చెల్లించకపోతే, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని జెనిగల మహేష్ యాదవ్ హెచ్చరించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం కేవలం మాటలకే పరిమితమని విమర్శించారు. రైతుల పట్ల గౌరవం అవసరం రైతే దేశానికి వెన్నెముక అని గొప్పలు చెప్పుకోవడం తప్ప, అభివృద్ధి సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం శూన్యమని ఆయన అన్నారు. గ్రామ రైతులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.